జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 12 | జూలై | 2025 | పేజీలు: 13

### బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలి
మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్..
2



# పేదలకు ఆసరా.. సీఎం సహాయ నిధి



**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**



**చేవెళ్ల జూలై 11(ప్రజా జ్యోతి):** పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరాగా సీఎం సహాయనిది పథకం ఎంతో ఉపయోగపడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ ..మిగతా 2లో

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
# ఓ చారిత్రాత్మక నిర్ణయం





**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే. కేశవ రావు**

**గాంధీ భవన్లో ఘనంగా బీసీ రిజర్వేషన్ సంబరాలు**

**రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలి**

**మంత్రి వాకిటి శ్రీహరి**

**సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మీడియాకు సీట్లు పంచిన ఎమ్మెల్యే శంకర్**

**నందిగామ, జూలై 11(ప్రజాజ్యోతి):** రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం లో రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపటం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవ రావు తెలిపారు. విద్య, ఉద్యోగాలతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడా మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ..మిగతా 2లో

### దేశ భవిష్యత్తును
# మార్చేది విద్య
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్ ప్రతినిధి, 11 జూలై( ప్రజా జ్యోతి):** దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధి శివరెడ్డి పేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన, కళాశాలలో వివిధ విభాగాలకు ఎన్నికల్లో నాయకులుగా ఎంపికైన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ..మిగతా 2లో

### సుప్రీం కోర్ట్ సి.జె. జస్టిస్ గవాయ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో
# ఘన స్వాగతం పలికిన సి.ఎస్, డీజీపీ

**రాజేంద్రనగర్, జూలై 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. శంషాబాద్ విమానాశ్రయంలో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తో పాటు సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పగిడిగం టం శ్రీ నర్సింహా లకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు, డీజీపీ డా. జితేందర్, రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సి,పై మొహంతి,ఏ.జి. సుదర్శన్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.



## దేశ భవిష్యత్తును మార్చేది విద్య



**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. న్యాయ, వైద్య, ఐఐటి తరగతులు నిర్వహించేందుకు పరిపాలనపరంగా ఖచ్చితమైన చేయూతనందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కళాశాలలో విద్యార్థులు చేపట్టిన మాక్ ఎన్నికల నిర్వహణ విధానంపై చేపట్టిన వీడియో ఎంతగానో ఆకట్టుకున్నది. రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు ఘనంగా సన్మానం తో పాటు 10 వేల రూపాయల నగదు పారితోషికాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్నికైన లీడర్లను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వసతి గృహంలోని భోజన శాలలో విద్యార్థినిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కందిపప్పు, రవ్వ నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందజేస్తున్న మెను వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ మహమూదా ఫాతిమా, రిటైర్డ్ డిఎండబ్ల్యూఓ హనుమంతరావు, స్థానిక నాయకులు హఫీజ్, అబ్దుల్ బషీర్, వెంకట్ రెడ్డి, ఫక్రుద్దీన్, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఓ చారిత్రాత్మక నిర్ణయం



**మొదటి పేజీ తరువాయి...**

రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అదేవిధంగాఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ పెంపుదల కోసం ప్రయత్నం చేసి సాధించలేకపోయామని, కానీ నేడు ఎంతో పట్టుదలతో కామారెడ్డి డిక్లరేషన్ అమలుకోసం కోర్టు పరంగా చిక్కులు రాకుండా డెడికేషన్ కమిషన్ నియమించామని తెలిపారు. రిజర్వేషన్ పెంపుదలకు రాష్ట్రం ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారథ్యంలో అతి త్వరలో రిజర్వేషన్లు అమలుచేసి చిరకాల స్వప్నము సాధించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర అవతరణ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు అదేవిధంగా మీడియా ప్రతినిధులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# పేదలకు ఆసరా.. సీఎం సహాయ నిధి

**మొదటి పేజీ తరువాయి...**



కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేవెళ్ల షాబాద్ మొయినాబాద్ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే యాదయ్య పంపిణీ చేశారు. 52 మంది లబ్ధిదారులకు 23,80,500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం ద్వారా మైనార్టీ మహిళా సోదరీమణులకు ఉచితంగా 21 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసి చెక్కును మహమ్మద్ గౌరీబి మహమ్మద్ గౌస్ లబ్ధిదారులకు అందజేశారు. కులాంతర వివాహం చేసుకున్న నవాబ్ పేట్ మండలం ముబారక్పూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్ సాయి వర్షిత అనే లబ్ధిదారునికి కళ్యాణ లక్ష్మి రెండు లక్షల 50 వేలు విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం సహాయనిది పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ తో కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుని తోడ్పాటునందిస్తుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలను కాపాడుతుందన్నారు. అలాగే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగా వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేశామన్నారు.ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకోసం వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచేలా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, షాబాద్ దర్శన్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, నరేందర్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాణిక్యం, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు

# అందరూ సహకరించాలి..

**మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్...**



**తిరుమలగిరి జూలై 11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా బోనాల ఉత్సవాలకు గుర్తింపు వచ్చిందని,ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీమంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈనెల 13న బోనాల ఉత్సవాలు జరగనున్నందున ఉజ్జయిని మహంకాళి ఆలయంలో జరుగనున్న జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బోనాలను గొప్పగా జరిపేందుకు ప్రైవేట్ దేవాలయాలకు గత కెసిఆర్ ప్రభుత్వం సుమారు 15కోట్ల నిధులు ఆర్థిక సహాయం అందించిందని,నూతనంగా వచ్చిన ప్రభుత్వం కూడా కొనసాగిస్తుండటం పట్ల ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర పండుగగా ప్రకటించిన తర్వాతనే బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగిందని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతెలుగు ప్రజలు గొప్పగా జరుపుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేసారు.

అన్ని శాఖల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.మహంకాళి అమ్మవారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు వస్తారని,భక్తులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.13న తెల్లవారు జామున 3గంటల నుండే బోనాలు సమర్పిస్తారని పేర్కొన్నారు.భక్తులు క్యూలైన్ లో ఇబ్బందులు పడకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం సిసి కెమెరాల ఏర్పాటు చేయడమే కాకుండా,వివిధ ప్రాంతాల నుండి అదనపు పోలీసు సిబ్బందిని రప్పిస్తున్నట్లు వివరించారు.భక్తులకు త్రాగునీరు అందించేందుకు వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ పరిసరాలలోని ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.దక్కన్ మానవ సేవా సమితి,ఆర్య సమాజ్ వంటి పలు సంస్థలు వాలంటీర్ లుగా భక్తులకు సేవలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు.జాతర ఏర్పాట్ల విషయంలో తాను అధికారులతో పర్యవేక్షణ చేస్తున్నానని,భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకొస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్,అత్తిలి అరుణ గౌడ్,ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి,డిసి డాకు నాయక్,ఈఈ సుబ్రహ్మణ్యం,వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్,తహశీల్దార్ పాండు నాయక్,ఎలక్ట్రికల్ డిఈ బ్రహ్మానందం,ఎడిఈ దుర్గాప్రసాద్,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,నాయకులు కిషోర్,ఆకుల హరికృష్ణ,ఆంజనేయులు,శ్రీహరి,పబ్బ ప్రకాష్,సతీష్,విజయ్,గణేష్,మహేందర్,ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రభుత్వం చెట్లు పెడుతుంటే, విద్యుత్ అధికారులు చెట్లను నరుకుతున్నారు**

**శంషాబాద్ హౌసింగ్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ అలీ**

**శంషాబాద్‌లో చెట్ల నరికివేత పై ఫారెస్ట్, మున్సిపల్ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు**

**రాజేంద్రనగర్, జూలై 11 (ప్రజా జ్యోతి)** చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శంషాబాద్ హౌసింగ్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ అలీ డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు మెహిదీ గార్డెన్లో కాలనీలో గురువారం శంషాబాద్ విద్యుత్ అధికారులు ఇష్టం వచ్చినట్లు చెట్లు నరికి వేస్తున్నారని ఫారెస్ట్ అధికారులకు, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ కు,ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసిన కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 వ వార్డు మైది గార్డెన్ కాలనీలో గతంలో ప్రభుత్వం చెట్లను పెంచాలని చెప్పడంతో కాలనీలో చెట్లను పెంచి కాపాడుకుంటూ వస్తున్నామని అయితే గురువారం శంషాబాద్ విద్యుత్ శాఖ చెందిన వారు అక్రమంగా ఇష్టం వచ్చినట్లు చెట్లను అడ్డంగా నరికి రోడ్లపై పడేసి వెళ్తున్నారన్నారు. వారం క్రితం కూడా ఇదే విధంగా చెట్లనున్నరకి రోడ్లపై పడేసి వెళ్తే వాహనదారులకు పాదచారులకు ఎంతో ఇబ్బంది కలిగిందని కాలనీవాసుల మందరము నరికిన చెట్లను తొలగించుకున్నామన్నారు. విద్యుత్ అధికారులు ఆగడాలు భరించలేకపోతున్నామని అన్నారు. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుపెట్టి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా లక్షలాది మొక్కలు నాటుతుంటే మరోపక్క విద్యుత్ శాఖ అధికారులు మాత్రం బాధ్యత రైతంగా వ్యవహరిస్తూ చెట్లను నరికి వేయడం ఎంతవరకు సమంజసంమన్నారు చెట్లను అడ్డంగా నరికి రోడ్లపై వేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. చెట్లను నరికిన విద్యుత్ అధికారులపై ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రాధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలి





**తిరుమలగిరి జూలై 11(ప్రజాజ్యోతి):** నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉపాధి రంగంలో రాణిస్తు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపాల ప్రతాప్ ఆకాంక్షించారు.న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లో ఆత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటైనా ప్రిష ఫ్లెక్స్ ప్రింటింగ్ సంస్థను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తల్లితండ్రులు వారి పిల్లలు చెడు మార్గంలో వెళ్లకుండా వారి అభిరుచులకు అనుగుణంగా స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా సహకరించాలని సూచించారు.యువత కూడా స్వయం శక్తితో రాణిస్తు భవిష్యత్ లో మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా కంటోన్మెంట్ లో ప్రసిద్ధి చెందిన బొలారం డౌటన్ రోడ్ లోని శ్రీ తోట ముత్యాలమ్మ దేవి ఆలయంలో ఆషాడమాసం పురస్కరించుకొని కుటుంభ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.ఆలయ ప్రధాన అర్చకులు సియస్ మహేష్ రావు,గోవిందరాజ్ లు ఆయన కుటుంబ సభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదలు అందజేశారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆషాడ మాసంలో వివిధ రూపాల్లో కొలువు దీరిన అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో పూజిస్తే కరుణ కటాక్షాలతో భక్తుల కోరిన కోర్కెలు తీరుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నగర ఉపాధ్యక్షులు కరణ్ సింగ్,యజమాని పవన్ సింగ్,వినోద్ కుమార్,అడ్వకేట్ వెద్ ప్రకాష్,అజిత్ కళ్యాణ్,యాదగిరి,బండి శ్రీనివాస్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌ల చట్టం అమలు హర్షనీయం..

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**



**తిరుమలగిరి జూలై 11 (ప్రజా జ్యోతి)** 2018 బిసి రిజర్వేషన్ ల చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ లు బిసి లకు అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడంతో రాష్ట్రంలోని బిసి లకు మంచిరోజులు వచ్చాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సంతోషం వ్యక్తం చేసారు.కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు అన్నానగర్ చౌరస్థలో టిపీసీసీ కార్యదర్శి ఎస్ రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిసి లకు 42శాతం రిజర్వేషన్ లకై రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే,సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతన రిజర్వేషన్ లు అమలు అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బద్రీనాథ్ యాదవ్,మారుతి గౌడ్,అన్నానగర్ మురళి,మహేష్,నగేష్ యాదవ్,బాబురావు,సంతోష్ యాదవ్,మురళి ముదిరాజ్,శాంసన్ రాజు,గిరి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 307,308 పరిరక్షణపై ప్రభుత్వ చర్యలు శుభపరిణం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ జులై 11(ప్రజా జ్యోతి)** గాజులరామారం లోని సర్వే నంబర్ 307,308 లలో ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గత కొద్దీ సంవత్సరాలుగా సిపిఐ చేస్తున్న పోరాట ఫలితంగా నేడు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ అధికారులు ఆ స్థలం పరిరక్షణ కొరకు బడ్జెట్ కేటాయించడం శుభపరిణామమని ఇప్పటికైన స్థానిక అధికారులు పేద ప్రజలు కబ్జాదారుల చేతిలో మోసపోకుండా చర్యలు చేపట్టాలని పత్రిక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చర్యను స్వాగతించడం జరిగింది.

## యువత.. వ్యాపారంగంలో సాధించాలి ఘనత

**షాద్ నగర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు జమృద్ ఖాన్**

**షాద్ నగర్ నాగులపల్లి రోడ్డులో స్టార్ ఈవీ బైక్ సర్వీస్ సెంటర్ ప్రారంభం..**

**యజమానులు ఎండి సుమైర్, హర్ష రాజ్ పుత్ లకు అభినందనలు..**





**నందిగామ, జూలై 11(ప్రజాజ్యోతి):** యువత వ్యాపార రంగంలో ఇంతింత ఎదిగి తమ ఘనతను చాటాలని కాంగ్రెస్ మైనారిటీ నేత జమ్రద్ ఖాన్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో స్టార్ ఈవి బైక్ స్పేర్ పార్ట్స్, సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ వ్యాపార సంస్థ యజమానులు ఎండి సుమైర్, హర్ష రాజ్ పుత్ లు ఈ సందర్భంగా మైనారిటీ నేతను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపారానికి ప్రస్తుతం ప్రభుత్వం కూడా రుణాలు అందజేస్తుందని, అలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేతలు బీరప్ప, మహేందర్, జుబేర్, ముస్తఫా, మహేందర్, ఫయాజ్, మనోజ్, స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని పలు ప్రాంతాలు

**తిరుమలగిరి జూలై 11 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి డివిజన్ పరిధి లోని 11కెవి ఫీడర్లలో చెట్లకొమ్మల కత్తిరింపు,ఫీడర్ల నిర్వహణ పని,11కెవి ఫీడర్లు,డిటిఆర్ లు,ఎబి స్విచ్ అండ్ లైన్,ఎబి స్విచ్ మరమ్మతులు,మిడిల్ ఫేజ్ రైజర్ ఎరెక్షన్ సిబిడి,ఎల్ సి లకై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనవారం నిర్దేశించిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోయినపల్లి ఎడిఈ జి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం1వరకు బోయిన్‌పల్లి పరిధిలోని హెచ్ఎఎల్, సాగ్రామాట్,సాయి నగర్ కాలనీ,సెయింట్ జోసఫ్ స్కూల్,సెండ్ జార్జ్ పాఠశాల,మధ్యాహ్నం 2:30నుండి 5:30వరకు కొత్త బోయిన్‌పల్లి,శోభన కాలనీ,మాధవి నగర్,రాంరెడ్డి ఆసుపత్రి,సాగ్రామాట్ హోటల్ రోడ్ నెంబర్ 4,శోభన కాలనీ,అభిషేక్ టవర్స్,శోభన కాంప్లెక్స్,గౌడ్ పి టి నియర్ ఎస్ బి ఐ,శిరిడి సాయి కాలనీ,ఫిష్ మార్కెట్2, ఎస్ఎంఆర్1, బాంబే డయింగ్ ఇన్,మాధవి నగర్ బస్తి,విమల్ థియేటర్ వెనుకవైపు గల న్యూ శోభన కాలనీ బస్ స్టాప్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వ్యాపాం స్తులు స్థానిక ప్రజలు సహకరించాలని డిఈ కోరారు.

# బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### మైలార్దేవుపల్లిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం





**రాజేంద్రనగర్, జూలై 11 (ప్రజా జ్యోతి)** బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి లోని తన నివాసం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 42% బీసీ రెసర్వేషన్ లపై స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశంపై బీసీల హక్కులు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీల పాత్ర అమోఘమైనదని వారి అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు అమలుతీరును సమీక్షించి అవసరమైతే వాటిని మరింత పటిష్టం చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ఓసి బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటూ బీసీలపై ఎనలేని ప్రేమ చూపించారని ఆయన ముఖ్యమంత్రిని కొనియాడారు. అలాగే పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కూడా ఒక బీసీ పీసీసీ ప్రెసిడెంట్ గా ఉండడం బీసీ లందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎనిమిదేళ్ల నిర్వి ప్రద్యుమ్నా ఒకే కార్యక్రమంలో

# రెండు ప్రపంచ రికార్డులకు సాహసం

**శేరిలింగంపల్లి,జూలై 11 (ప్రజాజ్యోతి):** చదరంగానికి అభిమానులైనవారు ఓ అసాధారణ ఘట్టానికి సాక్షులయ్యారు. ఎనిమిదేళ్ల చిన్నది 'నిర్వి ప్రద్యుమ్నా,50కి పైగా చదరంగపు ఓపెనింగ్ ట్రాప్స్‌ను 50కి పైగా బోర్డులపై అత్యల్ప 30 ని. సమయంలో ప్రదర్శించి ఆశ్చర్యపరిచింది. అంతే కాకుండా, ఆమె 195 దేశాల అధికారిక కరెన్సీ లను కేవలం 4ని. 26 సెకండ్స్ లో గుర్తించి పేర్లు చెప్పింది. ఈ కార్యక్రమం కూకట్‌పల్లిలోని అశోక వన్ మాల్‌లో జరిగింది. రాయ్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు రాజశేఖరరెడ్డి వద్ద నిర్వి ప్రద్యుమ్నా చెస్ లో శిక్షణ పొందింది. ఒకే ఈవెంట్‌లో ఇంతవరకు లేని రెండు ప్రపంచ రికార్డులను ప్రయత్నించడం ద్వారా, నిర్వి చదరంగం మరియు ప్రపంచ జ్ఞానంలో తన అసాధారణ ప్రతిభను చూపించింది. ఈ కార్యక్రమంలో,ఆమె ప్రతి ఓపెనింగ్ ట్రాప్‌ను స్పష్టతతో, వేగంగా ప్రదర్శించి, 50కు పైగా చదరంగ బోర్డుల మధ్య మారుతూ గొప్ప నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అదే విధంగా, ప్రతి దేశానికి చెందిన అధికారిక కరెన్సీని ఫ్లాష్‌కార్డుల ద్వారా తక్షణమే గుర్తించి చెప్పడం ద్వారా ఆమె అసాధారణమైన మేధస్సు మరియు జ్ఞాపకశక్తిని నిరూపించింది. ఈ విజయంతో నిర్వి భారతదేశపు అత్యంత చిన్న చదరంగ మరియు జ్ఞాపకశక్తి కలిగిన ప్రతిభావంతుల జాబితాలో చేరింది. ఈ కార్యక్రమానికి హాజరైన జాతీయ




సీనియర్ చేస్ అర్బిటర్ ఉజ్వల్ చౌహాన్,నిర్వి విజయవంతంగా ప్రదర్శించిన ప్రతిభను ధ్రువీకరించి, ఈ అంశాలను లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపారు. హైదరాబాద్‌లోని న్యూయార్క్ అకాడమీలో మూడో తరగతి విద్యార్థినిగా ఉన్న నిర్వి, రాయ్ చదరంగ అకాడమీలో శిక్షణ పొందుతోంది. ఈ అకాడమీ వ్యవస్థాపకుడు రాజశేఖర్ రెడ్డి ఆమెకు గురువుగా,మార్గదర్శిగా ఉన్నారు. ఆమె తల్లిదండ్రులు ు డా. శ్వేత (ఐ క్షణా ఐ హాస్పిటల్ స్థాపకురాలు, నేత్రవిశేష నిపుణురాలు), మరియు బజ్జూరి ప్రద్యుమ్నా (వివెన్ ఇన్నొవేటివ్ టెక్నాలజీస్ స్థాపకుడు) ు తమ కుమార్తెకు సహజంగా ఉన్న



లాజికల్ థింకింగ్ మరియు అసాధారణ జ్ఞాపకశక్తిని గమనించి, చదరంగాన్ని పరిచయం చేశామని తెలిపారు. తమ కుమార్తె విజయాలు తమకెంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమం మరెన్నో పిల్లలను చదరంగం మరియు ప్రపంచ విజ్ఞానంలో ఆసక్తి కలిగించనిదిగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేలా పిల్లలను తీర్చిదిద్దాలి

### స్వచ్ఛ భారత్ మిషన్‌కు అంబాసిడర్, మేజర్ జనరల్ డా.ఎ.వి.కె.మోహన్

### ఓజీఎస్ లో ఘనంగా 15వ ఇన్వెస్టిచర్ సెర్మనీ



**హైదరాబాద్, జూలై 11 (ప్రజా జ్యోతి) :** తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేలా తీర్చిదిద్దాలని స్వచ్ఛ భారత్ మిషన్‌కు అంబాసిడర్ గా సేవలందిస్తున్న మేజర్ జనరల్ డా.ఎ.వి.కె.మోహన్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం పెంపొందించడంలో భాగంగా శుక్రవారం ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్(ఓజీఎస్)లో 2025-26 విద్యా సం.నికి 15వ ఇన్వెస్టిచర్ సెర్మనీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ మోహన్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణతో పాటు వ్యక్తిగత బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు. విద్యార్థులు దేశ సేవను ఏ రూపంలోనైనా చేపట్టాలని, ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు జ్ఞానం, వినయం, మానవ విలువలను ప్రతిబింబించేలా ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఓజీఎస్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన మాట్లాడుతూ విద్యార్థుల్లో బోధనా ప్రక్రియ మాత్రమే కాకుండా, మానసిక, భావోద్వేగ, సామాజిక పరిపక్వతను ప్రోత్సహించే విధానాన్ని అవలంబిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గురువులను అతిథులు జనార్దన్ రావు, వంశీధర్ కలిదాసు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్కూల్ రెస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ జి.రామాంజుల, జయ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో,చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శశిరేఖ తో, యూబీడి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవరసిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీడి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్,సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కళ్ళు తాగి మరణించిన వారిని పరామర్శించిన పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీలో కల్తీ కల్లు తాగి మరణించిన వారి ఇంటి వద్ద కు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పిఏసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కల్తీ కల్లు తాగి మరణించడం చాలా బాధాకరమైన విషయం అని, బాధాతప్త హృదయం తో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది అని, రాజకీయ నాయకులు ఎవరైనా బాధిత కుటుంబా లకు అండగా నిలవాలి తప్ప రాజకీయాలు చేయొద్దు అని,వారికి బాసటగా నిలవాలని చేయు తనదించాలని ,కల్తీ కళ్ళు ఘటనలో రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చేరిన వారందరినీ మెరుగైన వైద్యం కోసం నిమ్స్ గాంధీ ఆసుపత్రులకు తరలించాము అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు బాధితుల ఆరోగ్య పరిస్థితి వివరాలను సేకరిస్తున్నాము అని,కల్తీ కల్లు తాగి మృతి చెందిన కుటుంబాలకు కారణమైన అటువంటి కల్లు దుకాణలను సీజ్ చేయించాము అని, ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అని, మళ్లీ కాలనీల మధ్య కల్లు దుకాణాలు ఓపెన్ చేస్తే వాళ్లతో రాళ్లతో కొట్టి చంపిన తప్పులేదు అని, పేద ప్రజల జీవితాలతో ఆడుకునేవారిని ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ కల్తీ వ్యాపారాలు చేసే ఎవరికైనా కఠిన చర్యలు తీసు కోవాలి అని,ఎక్సైజ్ అధికారులు, ఆరోగ్యశాఖ మంత్రి, ప్రభుత్వాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేస్తున్నాం అని, బాధిత కుటుంబా లకు ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి బాధితులకు అండగా నిలిచే విధంగా కృషి చేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.

బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం తరపున అందిస్తామని,అన్ని విధాలుగా అండగా ఉంటానాని, ఎవరు అధైర్య పడకూడదని ,ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అధికారులు అలసత్వం వీడి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టా లని,పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామ కృష్ణ గౌడ్,పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్,బోయ కిషన్, వెంకట్ నాయక్, లింగం, దర్శన్, సత్యనారాయణ, పద్మారావు,లక్ష్మీ, శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల మస్జీద్ బండ మెయిన్ రోడ్డులో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి 'రోడ్ సేఫ్టీ డ్రైవ్' లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత డ్రైవ్ ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చని,సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించవచ్చని అన్నారు. రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి, తద్వారా సురక్షితమైన రోడ్లను నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాశ మోని శ్యామ్ రావు ముదిరాజ్ కు 'శ్రమశక్తి అవార్డు-25' ప్రధానం



**హైదరాబాద్, జూలై 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం సావినేర్ ఆవిష్కరణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి శాఖ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు కాశ మోని శ్యామ్ రావు ముదిరాజ్ కు ఈ ఏడాది శ్రమశక్తి అవార్డు-2025ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ జ్ఞాపిక, పూలమాల, శాలువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు. శ్యామ్ రావు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు ద్వారా తనపై మరింత భారం, బాధ్యత పెరిగిందన్నారు. ఈ సంస్థకు అభివృద్ధికి తానెప్పుడూ ముందుంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ముద్దపురం మధుసూదన్ గౌడ్, తెలంగాణ అన్ని జిల్లాల నుండి మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**12వ డివిజన్ హిమాయత్ సాగర్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**




**రాజేంద్రనగర్, జులై 11 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ఇండ్లలోని వ్యాపార సముదాల్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ డివిజన్ హిమాయత్ సాగర్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డిఈఈ సెట్ అడ్మిషన్లలో ఈడబ్ల్యుఎస్ కోటా అమలు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ శ్రీవైష్ణవ రాష్ట్ర సేవా సంఘం**



**హైదరాబాద్, జూలై 11 (ప్రజా జ్యోతి) :** పాఠశాల విద్యా శాఖలోని డిఈఈ సెట్ అడ్మిషన్లలో ఈడబ్ల్యుఎస్ కోటా వెంటనే అమలు జరపాలని తెలంగాణ శ్రీవైష్ణవ రాష్ట్ర సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సేవా సంఘం అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పీచర కృష్ణమాచార్యులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలోని డి.ఈడి సీట్ల భర్తీ కొరకు నిర్వహించే కోర్సుల్లో ఈడబ్ల్యుఎస్ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేద తరగతుల విద్యార్థులకు 10 శాతం కోటా అమలు చేయక పోవడంతో దాదాపు 375 సీట్లలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన అగ్రవర్ణ విద్యార్థులకు నష్టం చేకూరుతుందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సత్వరమే చొరవ తీసుకుని, సంబంధిత డిఈఈ సెట్ కన్వీనర్ కి ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతం డి.ఎడ్ సీట్ల భర్తీలో ఈడబ్ల్యుఎస్ అమలు చేయడం ద్వారా 375 మంది అగ్రవర్ణ పేద విద్యార్థులకు చదువుకునే(తక్కువ ఫీజుతో) అవకాశం కలుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని 'సెట్'లలో అమలు చేస్తున్న విధంగానే, రాష్ట్రంలోని 'డిఈఈసెట్'లో కూడా ఈడబ్ల్యుఎస్ కోటా అమలు చేసి, ఆర్థికంగా వెనకబడిన అగ్రవర్ణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని 'శ్రీ వైష్ణవ రాష్ట్ర సేవా సంఘం' పక్షాన ముఖ్యమంత్రిని డిమాండ్ చేసారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



మహేశ్వరం, జులై 11, (ప్రజా జ్యోతి) కొంపల్లి లోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సంస్థాగత నిర్మాణంలో భాగంగా కమిటీల ఏర్పాటు కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిశీలకులు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్, చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ ఈ సందర్భంగా గత రెండు నెలలుగా పార్టీ నిర్మాణంలో భాగంగా కమిటీల ఏర్పాటు కోసం జరిగిన సమావేశాలు వారి నుండి సేకరించిన సమాచారం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బసవరాజ్ సారయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, కొలను హనుమంత్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, భూపతి రెడ్డి, పరిశీలకులు ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, పీసరి మహిపాల్ రెడ్డి, సత్యం శ్రీరంగం, శరత్ చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి వెళ్లే రహదారి వెంటనే పూర్తి చేయాలి

**తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటగళ్ళ రాజ్ కుమార్**



మహేశ్వరం, జులై 11,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల గ్రామంలో ఉన్న శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానం కు వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే పూర్తి చేయాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటగళ్ళ రాజ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. బోనాల ఉత్సవాలు రావడంతో అమ్మవారి దేవాలయం వద్దకు వచ్చే భక్తులకు ఇబ్బందులు పడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కోటగళ్ళ రాజ్ కుమార్, సౌకుంట్ల యాదయ్య, బోధ పాండురంగారెడ్డి, మునుగని రాజు, గోనమోని బాలరాజ్, ఎరుకలి రామస్వామి, తోడేటి గోవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, బుసరా గారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ ముఠా**

**ఒరిస్సా నుండి రెండు కార్లలో పూణేకు గంజాయి అక్రమ తరలించే యత్నం**

**మహిళతోపాటు ఆరుగురు నిందితుల అరెస్టు, మరొక నిందితుడు పరారీ**

**వారి వద్ద నుండి 60 లక్షల విలువచేసే 108 కిలోల గంజాయి, రెండు కార్లు, 6 సెల్ ఫోన్లు,9,700 నగదు సీజ్**

**డ్రగ్స్ రహిత తెలంగాణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

**- రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్**





రాజేంద్రనగర్, జూలై 11 (ప్రజా జ్యోతి) డ్రగ్స్ రహిత తెలంగాణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ అన్నారు.రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ రాజేంద్రనగర్ లోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా ఒరిస్సా నుండి పూణేకు అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారని రాజేంద్రనగర్ ఎస్ ఓటీ పోలీసులకు వచ్చిందని దానిలో భాగంగానే గురువారం రాత్రి రాజేంద్రనగర్ లోని ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 17 టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ఎస్ఓటి పోలీసులు, రాజేంద్రనగర్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా రెండు కార్లు వచ్చాయని షిఫ్ట్ కారు (ఎంహెచ్ 12 జీక్యూ 0090) మరో కారు ఇగ్నిస్ (ఎంహెచ్ 12 ఖఔక్యూ 6242) రెండు కార్లను పోలీసులు చుట్టుముట్టి తనిఖీలు నిర్వహించగా కార్ల నుండి 108 కిలోల గంజాయి అని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయి తరలిస్తున్న గ్యాంగ్ మొత్తం పూణేకి చెందిన వారిని అన్నారు. పూణేలో అందరూ మాట్లాడుకుని ఒరిస్సాకు వెళ్లి పవన్ దీప్ అనే వ్యక్తి గాంజాయ్ సప్లై చేయడంలో కీలక సూత్రధారిని అతనితో మాట్లాడుకొని గాంజాయ్ తీసుకొని పూణేకి వెళుతుండగా పట్టుబడడం జరిగిందన్నారు. ఒరిస్సాలో కిలో గంజాయి కి 2500 చొప్పున తీసుకొని పూణేలో కిలోకు 25 వేల రూపాయల చొప్పున విక్రయిస్తుంటారన్నారు. పట్టుపడ్డ నిందితులు మహారాష్ట్ర పూణే చెందిన ప్రశాంత్ గణేష్, గణేష్ జాదవ్, సచిన్ దిలీప్ రన్వేరి, రోహన్ పండుగ పవర్, రాహుల్ బాబు రావు దవేరి, గౌరవ్ నాటికర్, పట్టుబడ్డ ఆరుగురు నిందితులలో ఒకరు మహిళ ఉన్నారన్నారు మరో నిందితుడు పవర్దీప్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ నిందితుల వద్ద నుండి 108 కిలోల గంజాయి, 6 సెల్ఫోన్లు, 9700 నగదు, రెండు కార్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్వాధీనం చేసుకున్న గంజాయి 60 లక్షల విలువ చేసేదిగా ఉంటుందన్నారు. నిందితులను రిమాండ్ తరలించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు వాడుతున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712671111 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు సమాచారం వివరిచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కేవస్ రావు, రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, సిఐ క్యాస్ట్రో, ఎస్ఓటి ఏసిపి, సీఐ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది

**శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు**

**మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం**

**200 మంది మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ**








రాజేంద్రనగర్, జూలై 11 (ప్రజా జ్యోతి) మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు సంతోషంగా ఉంటుందని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు అన్నారు.వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ మహిళ మండలిలో మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలకు దాదాపు 200 మందికి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు, బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు, గుండె పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ఉండి పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు మహిళలు కుటుంబంతో పాటు వాళ్ళ నిత్యం పనిచేస్తూ ఎంతో పని ఒత్తిడికి గురవుతుంటారని దానివల్ల వాళ్ళు ఆరోగ్యం పై శ్రద్ధ చూపకపోవడంతో అనారోగ్యం బారిన పడుతూ ఉంటారన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పిడి వెంకట నారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు
# ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

**శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ పిలుపు**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 11 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, పర్యావరణ పరిరక్షణతోనే సమస్త ప్రాణకోటి మనుగడ కొనసాగుతుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏజీఎం సతీష్ ప్రిన్సిపల్ శమంతకమణి తో కలిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి లో లభించే వనరులతో తన జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి ప్రయత్నం సాగిస్తున్నాడు. పర్యావరణం పై జరుగుతున్న ప్రయోగాల ఫలితంగా జీవకోటికి ముప్పు వాటిల్లేందుకు కారణం అవుతున్నాడు.మానవుడు నివాస గృహాల కోసం,వంట చెరుకు కోసం విచక్షణ రహితంగా చెట్లను నరికి వేస్తున్నారు. చెట్లు గాలిలోని కార్బన్డయాక్సైడ్ ను గ్రహించి గాలిని శుభ్రపరుస్తాయని చెట్లు ఉష్ణోగ్రత నియంత్రణకు తోడ్పడుతాయని ఇలాంటి బాధ్యతను నిర్వర్తిస్తున్న చెట్లను నరికి వేయడం మానవ వినాశనాన్ని కోరి తెచ్చుకోవడమే అన్నారు. పూర్వకాలంలో చెట్లను దైవ స్వరూపంగా భావించి పూజించేవారని వాటికి ఎలాంటి హాని తలపెట్టకుండా సంరక్షించే వారిని అందుకే వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు అన్నారు. మానవుడు తన తెలివితేటలను సక్రమంగా ఉపయోగించుకోలేక తనకు ఎంతో మేలు కలిగించే చెట్లను ధ్వంసం చేస్తూ సమస్త జీవకోటి విధ్వంసానికి కారణం అవుతున్నాడన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒక చెట్టును నరికి వేయవలసి వస్తే అందుకు బదులుగా పది మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తించేందుకు ఎన్నో అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించారని, ప్రస్తుతం నిర్వహిస్తున్నారని పర్యావరణ పరిరక్షణ అనేది ఒక దేశానికి ఒక ప్రాంతానికి సంబందించినది కాదని ఇది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్య అన్నారు. భారత ప్రభుత్వం 1980లో అడవుల నరికివేతను నిషేధించిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి మాట్లాడుతూ పళ్ళు ఫలాలు కలపా కాగితం రబ్బరు ఔషధాలు మొదలగు వాటి కోసం చెట్లను నరకడం అవసరమే అయినప్పటికీ అంతకు రెట్టింపు స్థాయిలో మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత మనమందరం చేపట్టవలసి ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి తన బాధ్యతగా రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. మన భవిష్యత్తు వెలుగు కోసం చెట్లను విపరీతంగా నరికి రేపటి భావితరాలకు చీకటిని మిగిల్చవద్దని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తెలియజేస్తూ విద్యార్థులు వేసిన చిత్రాలు అందరిని విశేషంగా ఆకట్టుకు న్నాయి. వీటిలో కొన్ని చిత్రాలను కాంపిటీషన్కు తీసుకొని వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలోని ప్రతి విద్యార్థి తో మొక్కలను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి, హై స్కూల్ కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీతి, ఏవో శేఖర్, జోనల్ పెట్ అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీకొన్న ప్రైవేట్ బస్సు**

**ప్రమాదం సమయంలో ఆటోలో 13 మంది ప్రయాణికులు**

**ఒకరు మృతి, 9 మందికి గాయాలు**

**మరో ముగ్గురు పరిస్థితి విషమం**





**రాజేంద్రనగర్, జూలై 11 (ప్రజా జ్యోతి)** ప్రయాణికులతో వెళుతున్న ఆటోను ఓ ప్రైవేట్ బస్సు ఢీకొని ఒకరు మృతి మరో 9 మందికి గాయాలైన ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ విమానాశ్రయంలో వీఆర్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేస్తూన్న హౌస్ కీపింగ్ సిబ్బంది గురువారం రాత్రి సమయంలో తమ విధులు ముగించుకుని శంషాబాద్ విమానాశ్రయం రోటరీ మూడు నాలుగు మధ్య ప్రయాణికులు ప్రయాణిస్తున్న ఆటోను ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీకొట్టంది. ఆటోలో 13 మంది ప్రయాణికులు ఉన్నారు ఈ ప్రమాదంలో హౌస్ కీపింగ్ విభాగంలో పనిచేసే నల్గొండ జిల్లా కంబాలపల్లి మండలం మంగళ్ తాండాకు చెందిన లక్ష్మయ్య (50) అనే వ్యక్తి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించాడు మహబూబ్నగర్ జిల్లా ఉడిమియాల ప్రాంతానికి చెందిన హనుమంతు (29) కు తీవ్ర ఇంకా గాయపడ్డారు శంషాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో విజయ, భాగ్య, హనుమంతు, రమాదేవి, రాము, వెంకటమ్మ, లక్ష్మీ, ఝాన్సీ, శంకర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి నిర్మల, బుజ్జి, లక్ష్మి, ఆటో డ్రైవర్ నాగరాజు కు స్వల్ప గాయాలయ్యాయి ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్తి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్ తు చేస్తున్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పట్ల హర్షం వ్యక్తం చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్

**నియోజకవర్గం మండలాలు మున్సిపల్ లో సంబరాలు నిర్వహించాలి**



**మహేశ్వరం, జులై 11,(ప్రజా జ్యోతి)** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పట్ల మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్ హర్షం వ్యక్తం చేశారు.నిన్న ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ జిల్లా కేంద్రాల్లో నియోజక వర్గ కేంద్రాలలో, మండల కేంద్రాల్లో మున్సిపాలిటీ, డివిజన్ కేంద్రాలలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కిబిసి రిజర్వేషన్లు అంశానికి ముందడుగు వేసి అందరిని తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రచార కార్యక్రమాలు, పాలాభిషేకం నిర్వహించారు.

## ఎస్సీ మహిళల పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ప్రారంభించాలి

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**



**చేవెళ్ల జూలై 11(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో కేంద్రంలో ఇంటర్ విద్యార్థినిల వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించాలని పీడీఎస్యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖనాపురం రాజేష్ అధికారులను డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న కళాశాల బాలికల వసతి గృహాన్ని విద్యార్థి సంఘాల నాయకుల చొరవతో 2018 లో చేవెళ్ల ప్రాంతానికి ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటినుండి 2024 వరకు ఓ అద్దె భవనంలో కొనసాగించారు. అనంతరం దానిని ఖాళీ చేసి కొన్ని రోజులు ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహంలో కొనసాగించారు. ప్రస్తుతం అందులో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఇబ్బందిగా ఏర్పడింది. కాబట్టి ఇప్పుడు ఆ భవనాన్ని ఖాళీ చేయడం జరిగింది.. విద్యార్థుల కోసం నూతన భవనాన్ని గత రెండు నెలల హాలిడేస్ రోజుల్లోనే అధికారులు నూతన భవనాన్ని చూసి విద్య సంవత్సరం ముందే హాస్టల్ నీ ప్రారంభించి విద్యార్థులను అడ్మిషన్స్ చేసుకోవాలి కానీ సంక్షేమ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు వివిధ కళాశాలలో అడ్మిషన్లు తీసుకొని హాస్టల్ వసతి కోసం అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి బాలికల పోస్ట్మెట్రిక్ హాస్టల్ ని వెంటనే ప్రారంభించి విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవాలని అధికారులను కోరారు.

# రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైంది



## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**రాజేంద్రనగర్,జూలై 11 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పాల్గొన్నారు.ఈ సమావేశానికి కేతరాజు నరసింహ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకుంటున్న పరిస్థితి నేడు కనిపిస్తున్నదని ఒకపక్క ఎమ్మార్పీఎస్ వర్గీకరణ మరో పక్క స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు బీసీ ఉద్యమాలకు తలొగ్గి రాష్ట్రంలో బీసీకులగణనను చేపట్టడం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపి రాష్ట్రపతి ఆమోద ముద్రకై డిమాండ్ చేయడం మంచిపరిణామం అని అన్నారు. మరోపక్క కరుడుగట్టిన బీసీ వ్యతిరేక పార్టీ బిజెపి కూడా బీసీ ఉద్యమాలకు తలవంచి బీసీ కుల గణన చేపడతామని ముందుకు రావడం జరిగిందన్నారు.ఇవన్నీ కూడా బీసీ ఉద్యమ విజయాలుగా భావించవచ్చని ఆయన అన్నారు.

సెప్టెంబర్ 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేసేలా చర్యలు తీసుకోవాలని అన్నరు. ఎట్టి పరిస్థితుల్లోనూ 42 శాతం రిజర్వేషన్ తేల్చకుండా స్థానిక ఎన్నికలకు వెళ్ళనీయబోమని అందుకు అవసరమైతే రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలను ఐక్యం చేసి బీసీ ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాములు గౌడ్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, సౌజన్య, నరేందర్, సదానంద గౌడ్, పడమటి వెంకటయ్య, శంకర్, రాపోలు రమేష్, బండారి రేణుక, కొండే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



**జూబ్లీహిల్స్,జులై11(ప్రజాజ్యోతి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్, యూసఫ్ గుడా, షేక్ పేట్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్బంగా మంత్రులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి వివక్షపూరితంగా జరిగిందని.. ఆ పార్టీ ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలలోనే అభివృద్ధి పనులు చేసుకున్నారని అన్నారు. కాగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, అలాగే ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తద్వారా హైదరాబాదు నగర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ వెంకటస్వామి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజారుద్దీన్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్, నాయకులు నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణతో జనాభా నియంత్రణ

### జనాభా సమస్యలపై అవగాహన ర్యాలీ



**యాచారం, జులై 11 (ప్రజాజ్యోతి):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నేడు జనాభా సమస్యలు అలాగే పెరిగిపోతున్నాయని జనాభా సమస్యలపై అవగాహన కల్పించేందుకే ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని వైద్యాధికారులు చెప్పారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడారు. ప్రపంచంలో మొదటిగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని దేశంలోనే ప్రారంభించారని అన్నారు. అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని పెరుగుతున్న జనాభా అనేక సామాజిక సమస్యలకు దారి తీస్తుందని అన్నారు. జనాభా నియంత్రణలో కుటుంబ నియంత్రణ పద్ధతుల్ని పాటించాలని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మృదుల, డాక్టర్ లలితా దేవి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పట్ల హర్షం

### కందుకూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించిన

### కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**మహేశ్వరం, జులై 11, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ కందుకూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి, బిసి రిజర్వేషన్లు అంశానికి ముందడుగు వేసి అందరిని తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,రాష్ట్ర మంత్రి వర్గానికి, నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి, ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ సరికొండ మల్లేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ శ్రీధర్, డైరెక్టర్ యుగంధర్ గౌడ్, సీనియర్ నాయకులు అజీజ్, బొక్క సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, వరికుప్పల బాబు, దర్శన్. పాండురంగారెడ్డి, గాదె కుమార్, మోటి రమేష్, పాముల కృష్ణ, మహేందర్, చిందం శ్రీకాంత్, జగదీష్ కురుమ, బంటారం శ్రీనివాస్ గౌడ్, గాండ్ల నవీన్, మహేందర్, బురాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 11, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలు అందరినీ ఆప్యాయతతో పలకరించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు పాటలతో సందడి చేస్తూ కార్యక్రమాన్ని సంతోషంగా జరిపారు. జానపద గీతాలు, ఆటపాటల మధ్య గోరింటాకు వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోరింటాకు వేయడం అనేది స్నేహానికి, ప్రేమకు, శుభానికి ప్రతీక. ఈ సాంప్రదాయం మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు ప్రతి ఒక్కరి కుటుంబానికి ఆనందం, ఆయుష్షు, ఆరోగ్యం తీసుకురావాలి" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, ఆనందంగా గడిపారు. కార్యక్రమం అంతటా హర్షాతిరేకాలు, ఉత్సాహంతో కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, సిద్దాల లావణ్య బీరప్ప, లలిత జగన్, విజయలక్ష్మి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, జనగా భారతమ్మ కొమురయ్య యాదవ్, ఇందిరా దేవేందర్, సుర్వి లత, నిర్మల, గాయత్రి, ఊర్మిళా రెడ్డి, సునీత రెడ్డి, స్వప్న రెడ్డి, శారద, మచ్చ రోహిణి రమేష్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, మరియు తదితర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణమే బలమైన పునాది

**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



**మహేశ్వరం, జులై 11,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కెఎల్ఆర్ సూచన మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఆద్వర్యంలో క్లస్టర్ కన్వీనర్ కాకి ఈశ్వర్, మహేశ్వ రం మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ యాదయ్య, రాష్ట్రెఎస్ సి సెల్ కన్వీనర్ నర్సింహ్మా,మండల పరివేక్షకులు రాజ్ నాయక్ సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ అధ్యక్షుతన జరిగిన బాచుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీనీ అనుబంధ విభగాల కమిటీలను, కార్యకర్తల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాధ్యమైనంత త్వరగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటు చేస్తన్నామని అన్నారు.టిఆర్ఎస్ పార్టీ నీళ్ళు, నిధులు, నియామాకలు అంటూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారంతో చెప్పిన వాగ్ధానాలకు విరుద్ధంగా ప్రాజెక్టుల నిర్మాణం చేయకుండా కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కాళేశ్వరంగా మారింది నీళ్ళును వృదా చేయడమే కాకుండా అప్పనంగా ఆంద్ర ప్రాంతాని అప్పజెప్పేసింది,ఇక నిదులను అవినీతి, అక్రమాలతో దుర్వినియోగం చేసింది, నియమా కాలను చేయకుండా నిరుద్యోగులను వంచించి తెలంగాణ ప్రజలను దగా చేంసిందని అని అన్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా చేవులపల్లి కృష్ణ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా కత్తుల శ్రీశైలం, మహిళ సెల్ అధ్యక్షురాలు కళ్యాణ్ కార్ లక్ష్మి భాయ్ , ఎస్టీ సెల్ అధ్యక్షుడు వలిగే కృష్ణ ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగీర్, బీసీ సెల్, కిసాన్ సెల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నుండి ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, కమిటీ సభ్యులు అనేగౌని నవీన్ గౌడ్, కొంతం యుగంధర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, అలాగే పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం, ఇటమోని బాల మల్లేష్ యాదవ్,అనెగౌని నాగేష్ గౌడ్, కత్తుల మల్లేష్, యాలాల రాఘవేందర్, కందుకూరి అంజయ్య, కందుకూరి మహేష్, పగడాల భాస్కర్, కత్తుల ధనుంజయ్, పేదిగాని మహేందర్, పిరికిరాల కుమార్,ఎర్ర రాములు, కటం దేవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

**చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్**



**చేవెళ్ల జూలై 11(ప్రజా జ్యోతి):** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం చేవెళ్ల ప్రజా జ్యోతి దినపత్రిక విలేకరితో ఆయన మాట్లాడారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.

**వ్యాధులు రాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలడానికి దోమలే కారణమని ఆ దోమలు విజృంభించకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదన్నారు.

వృద్ధులు చిన్నపిల్లలు ఉన్నచోట మాస్కు ధరించాలన్నారు. చిన్నపిల్లలకు ఐస్క్రీమ్లు, చల్లటి పదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోజు ఓపి 500 మంది వరకు ఆస్పత్రిలో సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**అన్ని రకాల టెస్టులకు టీ హబ్ ఏర్పాటు చేయాలి**

ఆస్పత్రిలో కొన్ని టెస్టులు నిర్వహిస్తున్నామని చేవెళ్ల మున్సిపల్ ఏర్పాటు అయినందున చేవెళ్లలో టీ హబ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు

అన్ని రకాల టెస్టులు ఇక్కడే సాధ్యమవుతుందని ఇప్పుడు కొన్ని టెస్టులకు వికారాబాద్ కి శాంపుల్స్ పంపాల్సి వస్తుందన్నారు. డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**వంద పడకల ఆసుపత్రి**

మూడేళ్ల క్రితం 100 పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు అయ్యాయని స్థల పరిశీలన విషయంలో తీవ్ర జాప్యం జరిగిందని కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే వంద పడకలు నిర్మించాలని దానికి సంబంధించిన ఇంజనీర్లు సర్వే చేశారని త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

# అభివృద్ధి పనులపై పర్యవేక్షణ ఉండాల్సిందే

**కలెక్టర్ నారాయణరెడ్డి**

**ఆకస్మిక తనిఖీ, అభివృద్ధి పనులపై వివరాల సేకరణ**



**యాచారం, జులై 11 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లోనూ అధికారులు పాల్గొంటూనే పనుల్ని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మాడుగుల మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొనేందుకు వెళ్తుండగా కలెక్టర్ నారాయణరెడ్డి మార్గ మధ్యలో మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆకస్మికంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆర్డిఓ అనంతరెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప ఇతర వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్ని అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం అధిక సంఖ్యలో మొక్కలు నాటేందుకు ముమ్మర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు యధావిధిగా జరుగుతాయని నిర్దేశించిన సమయం ఎప్పుడైనా ఎన్నికల నిర్వహణకై అధికారులు సిద్ధం కావాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమం అనుసరించి ఎంపిక చేయబడి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఇతర అన్ని పనుల్లో అధికారుల పర్యవేక్షణ సవ్యంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, పంచాయతీరాజ్ ఏఈ సూర్య వంశీ, ఏపీఓ లింగయ్య, సెక్రటరీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోయినపల్లి డివిజన్‌లో రోడ్లు మరమ్మతులు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 11(ప్రజా జ్యోతి)** కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లి119వ డివిజన్ లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో రోడ్లు,మ్యాన్ హోల్స్ లకు శుక్రవారం అధికారులు మరమ్మతులు చేపట్టారు.డివిజన్ లోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్ లో రోడ్డులు పాడవడం,రాబోయేది వర్షాకాలం ,అదేవిదంగా బోనాల జాతర,వినాయక చవితి పండుగల సందర్భంగా డివిజన్ లోని ప్రతీ కాలనీ బస్తీలలో రోడ్ లు,మ్యాన్ హోల్స్ ఉన్నచోట పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం ఎస్ ఇంజనీరింగ్ విభాగం డిఈ అఖిల్,ఎఈ ఆశ,వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్,సీనియర్ నాయకులు టిప్పు యాదవ్,మధు గౌడ్,బిసి సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్,మల్లేష్ యాదవ్,బురి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు నిధులు కేటాయించడం అభినందనీయం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత



సికింద్రాబాద్/ కంటోన్మెంట్ జూలై 11:(ప్రజా జ్యోతి) జేబీఎస్ నుండి శామీర్పేట్, ప్యారడైజ్, సుచిత్ర వరకు చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా రూ.303 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి ఎలివేటెడ్ కారిడార్కు ఖర్చు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితోనే సాధ్యమైందని కంటోన్మెంట్ మహిళా సీనియర్ నాయకురాలు నాగినేనీ సరిత అన్నారు. ఏడో వార్డు పరిధిలోని లాల్బజార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీ గణేష్ చిత్రపటాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి ఆమె పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ...ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంకు రూ. 303 కోట్లను ఖర్చు పెట్టేందుకు ప్రత్యేక జీవోను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే శ్రీ గణేష్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగా రవీందర్ గుప్తా, అరవింద్, డానియల్,మహేష్,అశోక్,సుధాకర్,సందీప్, చిన్నా,రాకేష్,చంటి తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ఘాట్ హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిది జులై 11 శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన గత 112 రోజుల హుండీలు శుక్రవారం నాడు లెక్కించారు శ్రీమతి లావణ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి, దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారిగా హాజరైన వి. ప్రేం కుమార్ రావు, కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలొ, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువరన్ రెడ్డి, నారాయణ్ దుర్గారెడ్డి, శ్రీమతి కె. కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, శ్రీమతి యం. రాజేశ్వరి, ఆలయ అర్చకులు, సిబ్బంది, వాలంటీర్లు, భక్తుల సమక్షములొ లెక్కించగా రూ.55, లక్షల 14 వేల ఆదాయము వచ్చినవి. విదేశీ కరెన్సీ కేనడా డాలరు 10, కువైట్ దీనార్ 1, యు.ఎస్. డాలర్లు 43 శ్రీలంక రూపాయలు 200, కతార్ రియాల్స్, 11, యు.కె. పౌండ్స్ 5, యు.ఏ.ఇ. దిర్హాం 10 వచ్చినవి. ఆలయ ఈవో లావణ్య తెలియజేశారు

# ఆన్ లైన్ ద్వారా మోసపోయిన లబ్ధిదారులకు డబ్బులు ఇప్పించిన మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకట్

### కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



మోమిన్ పేట్ జులై 11 (ప్రజా జ్యోతి ) మోమిన్ పేట్ సర్కిల్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఆన్ లైన్ మోసాలకు పాల్పడిన నిందితు లను పట్టుకొని లబ్ధిదారులకు డబ్బులు ఇప్పించిన సంఘటన మోమిన్ పేట్ సర్కిల్ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ మర్పల్లి పోలీస్ స్టేషన్ నవాబుపేట పోలీస్ స్టేషన్ ల యందు ఆన్లైన్ సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించిన వివిధ ఫిర్యాదు లు రాగా అట్టి ఫిర్యాదుల మేరకు మోమిన్ పేట్ సర్కిల్ వారు కేసులు నమోదు చేసి అట్టి కేసులను మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో చేదించారు.అట్టి కేసులలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తుల అకౌంట్లో హోల్డ్ చేసి మరియు అట్టి అకౌంట్ లో నుండి డబ్బులు రికవరీ చేసి ఫిర్యాదుదారులకు తమ అకౌంట్లో జమ చేయించనైనది అని మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ తెలిపారు. అదేవిధంగా మోమిన్ పేట్ కు చెందిన శివకుమార్ తన ఫోను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి తన అకౌంట్లో ఉన్నటువంటి 1లక్ష 44000వేల రూపాయలను తమ అకౌంట్లో ట్రాన్స్ఫర్ చేసుకోవడం జరిగిందనీ ఇట్టి విషయమై శివకుమార్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయగా ఇందులో 1,44000/- వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. 64,000 రిఫండ్ కావడం జరిగింది మిగతా 80 వేల రూపాయలు కోర్ట్ ఆర్డర్ పెండింగ్ లో ఉంది అదేవిధంగా మోమిన్ పేటకు చెందిన శివశంకర్ రెడ్డి కి ఇన్సూరెన్స్ రెన్యువల్ అని ఫోన్ రాగా తొమ్మిది వేల రూపాయలు ఫోన్ పే చేయడం జరిగింది అది ఫ్రాడ్ కాల్ అని గ్రహించి 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ తొమ్మిది వేల రూపాయలు హోల్డ్ అవ్వగా 9000 రూపాయలను రిఫండ్ చేయించడం జరిగింది అదేవిధంగా మర్పల్లికి చెందిన రాజు తన ఫోన్ పోవడంతో తన అకౌంట్లో నుండి లక్ష రూపాయలు పోయినవి 1930 కి కాల్ చేసి లక్ష రూపాయలు హోల్డ్ చేయించి లక్ష రూపాయలను రిఫండ్ చేయించడం జరిగింది. అదేవిధంగా మర్పల్లికి చెందిన ఆసిఫ్ అలీ తనకు వాట్సప్లో వచ్చినటువంటి లింకును క్లిక్ చేయగా 252000/- వేల రూపాయలు పోగొట్టుకోవడం జరిగింది. అందులో 25 వేల రూపాయలు హోల్ లో ఉండగా రిఫండ్ చేయించడం జరిగింది అదేవిధంగా మర్పల్లికి చెందిన బ్రాహ్మం 27 వేల రూపాయలను ఇంస్టాగ్రామ్ లో ధని లోన్ యాప్ ఇన్స్టాల్ చేయగా తన యొక్క 27000/- రూపాయలు పోయినవి అందులో 9600 హోల్డ్ లో ఉండగా రిఫండ్ చేయించడం జరిగింది. అదేవిధంగా మర్పల్లి కి చెందిన మల్లయ్య అతనికి వాట్సప్ లో వచ్చినటువంటి లింకును క్లిక్ చేయగా 90 వేల రూపాయలు పోగొట్టుకోవడం జరిగింది అందులో భాగంగా 35 వేల రూపాయల హోల్డ్ లో ఉండగా 20,000 రిఫండ్ చేయించడం జరిగింది అదేవిధంగా నవాబ్ పేట్ కు చెందిన అరవింద్ రెడ్డి ఆన్లైన్లో గేమ్ ఆడి 1,20,000 పోగొట్టుకున్నాడు అందులో 90000/- హోల్డ్ లో ఉండగా 60,000/-వేల రూపాయలు రిఫండ్ చేయించడం జరిగింది 30 వేల రూపాయలు కోర్ట్ ఆర్డర్ పెండింగ్లో ఉంది. అని మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు మరియు పార్ట్ టైం జాబులకు సంబంధించిన ఫోన్ కాల్స్ కు ప్రజలు తమ సమాధానం ఇచ్చేటప్పుడు తమ యొక్క బ్యాంకు వివరాలు గానీ తమ ఎటిఎం వివరాలు గానీ ఎవరికి చెప్పకూడదు అని అన్నారు.వాట్సాప్ లలో వచ్చినటువంటి లింకులను క్లిక్ చేయకూడదు, ఏపీకే ఫైల్స్ లను కూడా తెరవకూడదు, ఈ విధంగా తమ వ్యక్తిగత వివరాలను ఎవరికి షేర్ చేయకూడదు అని అన్నారు.గుర్తు తెలియని వ్యక్తులతో చెప్పి మోసపోరాదు అని మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ ప్రజలకు అవగాహన చేయడం జరిగింది. అదేవిధంగా బాధితులకు జరిగినటువంటి విషయాలను తెలుసుకొని బాధితులకు తమ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది. బాధితులు తమ డబ్బులు తమకు రావడంతో హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఇప్పటివరకు మోమిన్ పేట సర్కిల్ లో 42,58,555

రూపాయలు సైబర్ క్రైమ్ ద్వారా పోగొట్టుకోవడం జరిగింది అందులో 10,46,883 రూపాయలు హోల్డ్ లో ఉండగా 865778 రూపాయలు రిఫండ్ చేయించడం జరిగింది. రూపాయలు 1,81,005 రిఫండ్ పెండింగ్ ఉంది అని మోమిన్ పేట సీఐ వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో మోమిన్ పేట్ సిఐ వెంకట్ మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్ మోమిన్ పెట్ సర్కిల్ సైబర్ వారియర్ ఎండి జావిద్ పిసి 6779 మరియు అనిల్ పిసి 9691 పాల్గొనడం జరిగింది.

# బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లపై బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి

### పిర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేత.



మేడిపలి జులై 11 (ప్రజాజ్యోతి) : బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవ సరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యం లో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయా ల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదా రులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరిం చాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధు సూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహా, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ సేన నందిగామ మండల అధ్యక్షులుగా

# తోట మహేందర్ ఎన్నిక

**కన్వీనర్‌గా మహేష్ గౌడ్**

**నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేత**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్**



షాబాద్ జులై 11(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఆధ్వర్యం లో నందిగామ మండల బీసీ సేన అధ్యక్షులుగా తోట మహేందర్ ను మండల కన్వీనర్ గా మహేష్ గౌడ్ ను నియమించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి కమిటీని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీసీ అంటేనే ఆర్ కృష్ణన్న ఆర్ అంటేనే బీసీలు అంటూ జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న అన్నారు అదే బీసీ సేన పనిచేస్తుందని వేస్తూ బీసీల ఐక్యమత్యాన్ని చాటుతూ రాజ్యాధికారం దిశగా పనిచేస్తుందని అన్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ అమలు చేయకపోవడం దురదృష్టం అన్నారు దేశ జనాభాలో 60 శాతం బీసీలు ఉన్నప్పటికీ చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించకపోవడం కారణమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉన్న మక్కువ చట్టసభల అమలు చేయడంలో లేదని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం పార్టీ టూ పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తోట మహేందర్ కు కన్వీనర్ మహేష్ గౌడ్ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి సౌజన్య, కార్యదర్శి మమత, యువజన అధ్యక్షులు శ్రీనివాస్ నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్ షాద్నగర్ టౌన్ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ జిల్లెట్ చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి నందిగామ మండల అధ్యక్షురాలు జ్యోతి ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు

స్రవంతి రాజ్ షాబాద్ మండల ఉపాధ్యక్షులు బాల్రాజ్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింలు, బిసి నాయకులు నవపేట్ శీను నాయకులు ఆవుల ఆంజనేయులు, నవపేట రవీందర్, ఆకుల జ్ఞానేశ్వర్,అల్వాల రమేష్, తోట అవినాష్ , పాల్కొండ రంజిత్, కుర్వ రాజు, దీము రమేష్,తోట మహిపాల్,గంగిశెట్టి శ్రీశైలం, మేకగూడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి) : మానవసేవే మాధవసేవని రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. కేంద్ర హెూమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం పరిగిలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 500 మందికి పరిగి ప్రభుత్వాసుపత్రిలో ( రోగులకు, సిబ్బందికి) పండ్లు, పులిహెూర (అన్నదాన) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ బండి సంజయ్ ని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. బండి సంజయ్ కి సేవ భావం ఉందని, వారి స్ఫూర్తితోనే సమాజ సేవ చేస్తున్నామన్నారు. ఇక ముందు విద్య, వైద్యం, ఆరోగ్యం పట్ల సేవకు అధిక ప్రాధాన్యతనిస్తూ సామాజిక స్పృహతో సమాజ సేవ చేస్తామని



తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, బిజెపి పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు చంద్ర లింగం, సుల్తాన్ పూర్ ఆంజనేయులు, ఆంజనేయులు, రామ్ రెడ్డి, దోమ రమేష్ కుమార్, శ్యాంసుందర్, చౌడపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, కులకచ్చర్ల మండల



అధ్యక్షులు గుండాల వెంకటయ్య, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, పరిగి పట్టణ నాయకులు ఎస్పీ శీను, జైశ్రీరామ్, పరిగి మండల నాయకులు భీమయ్య, బిజెపి నాయకులు ప్రకాష్, సాయి మహరాజ్, అజయ్, మనోహర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్,రెవెన్యూ భూమి హద్దులను ఏర్పాటు చేయాలి

**జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్,**

ధారూర్ జులై 11(ప్రజా జ్యోతి) ఫారెస్ట్,రెవెన్యూ భూమి హద్దులను ఏర్పాటు చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాజేందర్ అన్నారు. పారెస్ట్ భూమి ఆక్రమణకు గురైందని వివిధ దినపత్రికలలో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకొని ఎఫ్ బ్లాక్ ను జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్,సందర్శించారు. మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో పోతుల వాగులో కబ్జా చేశారని సంబంధించిన విషయం తెలుసుకొని శుక్రవారం నాడు ఫారెస్ట్ స్థలాన్ని పరిశీలించారు.ఫారెస్ట్ కు సంబంధించిన భూమి ఏరియాలో బౌండరీలను గెజిట్ ప్రకారం ఉండాలని ఎవరైనా ఫారెస్ట్ భూమిని కబ్జా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.సర్వే





అనంతరం తమ ఫారెస్ట్ భూమిని స్వాదిన పరుచుకుంటామని ఫారెస్ట్ భూమి సర్వే కొరకు జిల్లా సర్వేయర్ కు నివేదిక పంపించడం జరిగిందని జాయింట్ సర్వే అనంతరం నిజ నిజాలు తెలుస్తాయని ఆయన అన్నారు.ఫారెస్ట్ భూమిని ఆక్రమిస్తే తిరిగి స్వాధీన పరుచుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు శంకరా భారతి శనీశ్వర స్వామి దేవాలయం ఎనకతల గ్రామంనందు



మోమిన్ పేట్ జూలై 11 (ప్రజా జ్యోతి ) ఈరోజు నిర్వహించిన కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్మకం బహిరంగ వేలంపాట ఒక సంవత్సర కాలమునకు గాను రూపాయలు మూడు లక్షల యాభై వేలకు శ్రీ చర్ల శ్రీనివాస్ గారు దక్కించుకున్నారు గత సం□కన్నా ఈ సం□రూ85,000/- అదికముగా వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీవి.నరేందర్ గారు తెలిపారు.

## పోగొట్టుకున్న డబ్బులను 24 గంటల్లో చేదించిన కందుకూరు సి ఐ సీతారాం




మహేశ్వరం,జులై 11,(ప్రజా జ్యోతి) కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో నిన్న సాయంత్రం 05:00 గంటలకు ఎంకె విష్ణువర్ధన్, విటాయిపల్లి వద్ద పనిచేసే సురేష్ అను వ్యక్తి జైత్వారం గ్రామంలోని రామ్ రెడ్డి పౌల్ట్రీ ఫారం నుండి 4,01,400 (అక్షరాల నాలుగు లక్షల పద్నాలుగు వందల రూపాయల) ను ఒక బ్యాగ్ లో తీసుకోని తన ద్విచక్ర వాహనం పైన నుండి విటాయిపల్లి వెళ్తుండగా మార్గమద్యలో తన డబ్బులు ఉన్న బ్యాగు ఎక్కడో పడిపోయింది. అది గమనించి విష్ణువర్ధన్ కి చెప్పగా వెంటనే అతను కౌన్సెలర్ సుజాత రాములు, విటాయిపల్లి గారి ప్రోద్బలంతో కందుకూర్ పి ఎస్ వారికి చెప్పగా వెంటనే ఎస్హెచ్ఓ కందుకూర్ పోలీస్ వారు స్పందించి కృష్ణ, పిసి -11500 రమేష్, హెచ్సి -297 అను ఇద్దరిని ఆదేశించగ, వారు జైత్వారం నుండి అన్నీ కామెరాలు చెక్ చేసుకుంటూ కొత్తగూడ వైపు వచ్చారు. ఉదయం కొత్తగూడ లోని శ్రీ నీకేతన్ హై స్కూల్ వద్ద కామెరాలు చెక్ చేస్తుండగా ఆ స్కూల్ అడ్మిన్ బొద్దం రోజా నిన్న వారి స్కూల్ వద్ద ఒక బ్యాగ్ పడి ఉన్నది అని చూసి ఆ డబ్బుల బ్యాగ్ వారు తీసుకొని జాగ్రత్తగా భద్రపరిచారు. బ్యాగు ను వారు తిరిగి కందుకూర్ పోలీస్ వారికి ఇవ్వడం జరిగింది. అదే విషయాన్ని శ్రీ నీకేతన్ హై స్కూల్ యొక్క యాజమాన్యం ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. కావున విష్ణువర్ధన్ వెంటనే స్పందించి పోలీస్ వారికి తెలుపగా పోలీస్ వారు తక్షణమే అట్టి డబ్బులు వున్న బ్యాగ్ ని వెంటనే ఛేదించారు. కావున విష్ణువర్ధన్ గారు కందుకూర్ పిఎస్ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో సీతారామ్ , ఇన్స్పెక్టర్, సైదులు , కందుకూర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న పంచాయతి ఎన్నికలలో ఓటు అభివృద్ధి వైపా...?

**కొత్తవారికి అవకాశం కల్పించే ఆలోచనలో ప్రజలు,**

**గ్రామాలలో అభివృద్ధి కావాలంటున్న ప్రజలు,**



**ధారూర్ జూలై 11 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సర్పంచ్ పని తీరు గ్రామాభివృద్ధి అంశాల పట్ల వారి పనితీరు పట్ల నిశితంగా గమనిస్తున్న వివిధ గ్రామాల ప్రజలు.ధారూర్ మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో మేజర్ గ్రామా పంచయతిలు నాగసముందర్,నాగారం. కుక్కింద.ధారూర్.అభివృద్ధిలో అంతంత మాత్రమే అభివృద్ధి చెందాయి.చిన్న చిన్న గ్రామ పంచాయతీల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది.ఎన్నికలకు ముందు హామిలు ఇచ్చే నాయకులు ఎన్నికలు కాగానే తమ స్వలాభాలు చూసుకొని పలాయనం చిత్తగిస్తున్నారు.గ్రామాలలో కనీసం మంచి నీటి సౌకర్యం,పారిశుద్యం,వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్న కనీస పరిజ్ఞానం ప్రజా ప్రతినిధులలో లేకపోవటం శోచనీయం.రాబోయే రోజులలోనైనా ప్రజలకు సేవ చేసే వారు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.నిజాయితిగా ఉండే వారిని సర్పంచులుగా గ్రామాలలో గెలిపిస్తే గ్రామాభివృద్ధి సాద్యం అని ప్రజలు భావిస్తున్నారు. సర్పంచ్ అంటే ఎన్నికలలో పార్టి గుర్తులు లేకపోయిన పోటి చేసే అభ్యర్థులు వివిధ పార్టీల సహాయం తీసుకొనే ముందుకు వెళ్తారు.గ్రామాలలో ప్రస్తుత పరిస్థితులు వేరే విధంగా ఉన్నాయి.ఓటర్లు గ్రామాలలో సేవ చేసే వారిని మాత్రమే ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.

## నేడు ఎక్సైజ్ శాఖ నూతన భవనం ప్రారంభించనున్న మంత్రులు స్పీకర్

**జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కే విజయభాస్కర్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 11(ప్రజా జ్యోతి):**నేడు వికారాబాద్ లో ఎక్సైజ్ శాఖ నూతన భవనాన్ని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, పర్యాటకం, సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించ నున్నారని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కె విజయభాస్కర్ తెలిపారు. శనివారం ఎక్సైజ్ శాఖ నూతన భవనం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా స్థానిక ఎమ్మెల్యే శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ కమ్యూనికేషన్ మంత్రి శ్రీధర్ బాబు, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిరణ్, ఇతర నేతలు హాజరు కానున్నారని తెలిపారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించిన తిరుపతిరెడ్డి



**కొడంగల్ జులై 11 ప్రజా జ్యోతి న్యూస్ :**శుక్రవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి మరియు పలువురు అధికారులతో కలిసి ఇందిరమ్మ నమూనా ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 60 గజాల ఇల్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసిందని పేదల ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇంటి నమూనాను చూసి పట్టించుకోవాలని తెలుపుతూ పేదల కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని పేదల కోసం మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రతి ఒక్క సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు , కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు కంప్యూటర్ తదితర సామాగ్రిని అందజేశారు . కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ , కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , నేషనల్ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు , మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి , మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు , మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 11, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్య మంత్రి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని వారి చిత్రపటానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాలాభిషేకం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకీ ఈశ్వర్ ముదిరాజ్, ఏఎంసి వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్, అల్లే కుమార్ ఆవుల యాదయ్య, రాజు నాయక్, అంధ్యానాయక్ లాజర్, మోహన్ రెడ్డి, చంద్రమోహన్, రాజు, సుధాకర్, ఎర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మమ్మ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ తల్లి కర్రోళ్ల లక్ష్మమ్మ రాత్రి 12:30 పరమపదించిన విషయం తెలుసుకున్న మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన మహేశ్వరం గ్రామం చేరుకుని లక్ష్మమ్మ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారితో పాటు చిలకమర్రి నరసింహ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరపల్లి వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,సీనియర్ నాయకులు రాం రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్, మునగపాటి నవీన్, దేవుల నాయక్, షమీర్, సీతారాం నాయక్, సిల్వా రెడ్డి, రవీనా నాయక్, చెంద్ర శేఖర్ రెడ్డి,కాకి కుమార్, కటికల శ్రీను, కట్నం పర్వతాలు,యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్,శివ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం మెరుగైన దిగుబడిని మరియు మాతృభూమి రక్షణను నిర్ధారిస్తుంది



**సోమాజిగూడ,జులై11(ప్రజాజ్యోతి) :**గ్రామీణ భారతదేశాన్ని పరివర్తన చెందించే విషయానికి వస్తే, కేవలం పథకాలు మాత్రమే సరిపోవు. ఒక దార్శనికత, ఒక దిశ మరియు దీర్ఘకాలిక దృక్పథం అవసరం అని నిపుణులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దార్శనికత ఇప్పుడు భారతదేశ సహకార ఉద్యమం మరియు వ్యవసాయ సంస్కరణలలో స్పష్టంగా కనిపిస్తుంది. సహకార రంగంలో కొత్త శక్తి తరంగం ఊపందుకుంది. గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు స్వావలంబన గురించి చర్చించినప్పుడల్లా, సహకారం అనే భావన సహజంగానే గుర్తుకు వస్తుంది. అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన 'సహకార్ సంవాద్' కార్యక్రమంలో, సహకార సంస్థలతో సంబంధం ఉన్న మహిళలు మరియు అట్టడుగు స్థాయి కార్మికులు తమ విజయాలను అద్భుతమైన విశ్వాసంతో పంచుకున్నారు, మార్పు యొక్క గాలులు కాగితంపై మాత్రమే కాకుండా, భూమిపై కూడా వేళ్ళూనుకుంటున్నాయని ప్రతిబింబించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ శ్రేయస్సుకు మార్గం మన గ్రామాల సమిష్టి బలంలో ఉందని అన్నారు. అంకితమైన సహకార మంత్రిత్వ శాఖను సృష్టించినప్పుడు ఈ పరివర్తనకు బీజం పడింది. కానీ ఈ విత్తనాన్ని పెంపొందించిన ఘనత కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షాకే దక్కుతుంది. ఆయన సాంప్రదాయ విలువలతో పాతుకుపోయి, ఈ ఉద్యమాన్ని జాతీయ చర్చగా పెంచారు. నేడు, భారతదేశంలోని మారుమూల గ్రామాల్లో సహజ వ్యవసాయ నమూనాలు రూపుదిద్దుకుంటున్నందున మరియు సహకార సంఘాలు సేంద్రీయ ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు మార్కెటింగ్‌కు నాయకత్వం వహిస్తున్నందున, భారతదేశం తన వ్యవసాయాన్ని దాని మూలాలకు తిరిగి అనుసంధానిస్తున్నట్లు మరియు సహకారం ద్వారా పచ్చని, ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు పయనిస్తోందని స్పష్టంగా తెలుస్తుందన్నారు. సహకార్ సంవాద్ ద్వారా భారతదేశం అంతటా సహకార మహిళలతో షా పాల్గొన్నప్పుడు, అది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక ఉద్యమం యొక్క వ్యక్తీకరణ. ఈ ఉద్యమం వెనుక సంవత్సరాల అంకితభావం, సంస్థాగత అంతర్దృష్టి మరియు లోతైన సాంస్కృతిక అవగాహన ఉన్నాయి. పరిపాలనా చతురతను తీసుకురావడమే కాకుండా, భారతీయ గుర్తింపులో అంతర్లీనంగా ఉన్న ప్రకృతితో సహకారం మరియు సామరస్యం యొక్క స్ఫూర్తిని కూడా అర్థం చేసుకునే నాయకత్వంలో ఇవన్నీ సాధ్యమయ్యాయి. నేడు ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో మరియు అమిత్ షా మార్గదర్శకత్వంలో, 'సహకార్ సే సమృద్ధి' (సహకారం ద్వారా శ్రేయస్సు) నినాదం ఇకపై కేవలం నినాదం కాదు, ఇది భారతదేశ ఆర్థిక మరియు సామాజిక పరివర్తన యొక్క సజీవ వాస్తవికతగా మారుతోందన్నారు.

## బీసీల రిజర్వేషన్ల పెంపు నిర్ణయం చారిత్రాత్మకం

**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్**

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి స్వీట్లు తినిపించిన నాయకులు**







**చేవెళ్ల జూలై 11(ప్రజా జ్యోతి):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పెంపు నిర్ణయం చారిత్రాత్మకమని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మంత్రివర్గం ఆమోదించడం హర్షణీయమన్నారు. బీసీల పెంపు నిర్ణయంతో బీసీలు వర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రధాన చౌరస్తా వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గత పదిఏళ్ల బిఆర్ఎస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేసి 42% రిజర్వేషన్ల మాట నిలబెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య, ఎంపీటీసీ గణేష్, ఎంపీటీసీ రాజు, బట్టు విఠల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల కృష్ణ రెడ్డి, వెంకటాపూర్ మహేందర్ రెడ్డి, తొల్కట్ట మాజీ సర్పంచ్ సత్యనారాయణ, చిల్కూరు మాజీ సర్పంచ్ వీరభద్ర స్వామి, ఆర్మీ కుమార్ , నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొత్కపల్లి రాములు, మాజీ ఎంపీటీసీ మాధవ రెడ్డి చందా నగర్ మాజీ ఎంపీటీసీ గణేష్, వెంకటరెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ గుర్రాల భాస్కర్, ఆలూరి రాములు మైనారిటీ సెల్ రియాజ్, కరణ్, సుధకార్, మీనాజ్ , జయరాం రెడ్డి తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 45 కోట్లతో కొడంగల్ పెద్ద చెరువు అభివృద్ధి

**భూమి పూజలో పాల్గొన్న ఎనుముల తిరుపతిరెడ్డి**



**కొడంగల్ జులై 11 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ పురపాలక పరిధిలోగల మూడవ వార్డులో ని కొడంగల్ పెద్ద చెరువును 45 కోట్లతో అభివృద్ధి చేసేందుకు శుక్రవారం భూమి పూజ లో పాల్గొన్నారు , ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా కోడంగల్ పురపాలి క లోని మూడో వార్డు నందు గల పెద్ద చెరువు ను 45 కోట్లతో అభివృద్ధి పరుస్తున్నామని, చేపలు పట్టి జీవనోపాధి సాగించే కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో, కడ అధికారి వెంకట్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ,నీటిపారుదల శాఖ అధికారి , మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ , ఎంపీడీవో ఉషశ్రీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , నేషనల్ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు , స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ , పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బీజేపీ ప్రభుత్వం నుండి యెన్కెపల్లి గ్రామస్థులకు పూర్తి మద్దతు

**యెన్కెపల్లి రైతుల నిరాహార దీక్ష 6 వ రోజు**

**రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు**

**చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం**





**మొయినాబాద్: జూలై 11( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులోని బీసి, దళిత భూములు సాగు చేసుకుంటున్నారు, సర్వే నెంబర్ 180, 99 ఎకరాల 14 గుంటల భూమిపైన ప్రభుత్వం కన్ను పడింది, మీకు దోషాల కొరకు దళితుల భూమిపైన కన్ను ఎందుకని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్ శుక్రవారం రైతులతో మాట్లాడుతూ...యెన్కెపల్లి గ్రామీణ ప్రాంతాల రైతులకు ఈ భూమి పైనే ఆధారపడి బ్రతుకుతున్నారు, 70 సంవత్సరాలు నుండి ఈ రైతుల తాతలు కాలం నుండి ఈ రైతులు వర్షాకాలంలో ఒక పంట పండించుకుని బ్రతుకుతున్నారు, వీళ్ల దగ్గర నుండి ఈ భూమిని లాక్కోవడం, సరి కాదని తెలిపారు, అలా తీసుకోవాలనుకుంటే మొయినాబాద్ లోని ప్రభుత్వ భూమి చాలా వరకు ఉంది అక్కడ తీసుకోవచ్చు కదా అని తెలిపారు,యెన్కెపల్లి రైతులకు బిజెపి పార్టీ పూర్తి గా మద్దతు తెలుపుతుందని మండల అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, మొయినాబాద్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్,యెన్కెపల్లి బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్, అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బిలి కుమార్ గౌడ్, శర్వలింగం, జయశంకర్ గౌడ్, ఉమాశంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, జితేందర్, శివ, పాండు, నరేష్, జగపతి యాదవ్, శ్రవణ్ యాదవ్,యెన్కెపల్లి రైతులు పాల్గొన్నారు,